పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 19.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 224 || వెల (Price) రూ.8.00 | పంచమి


ఆదివారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-04. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి ఉదయం 7-30 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి సాయంత్రం 5-29 వరకు. వర్జ్యం: రాత్రి 2-56 నుంచి తెల్లవారుజామున 4-44 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-39 నుంచి సాయంత్రం 6-03 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-33 నుంచి సాయంత్రం 5-18 వరకు. అమృతకాలం: ఉదయం 9-30 నుంచి ఉదయం 11-16 వరకు.



# రైతన్నకు శాపం.. ఎవరిదీ పాపం!

- ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన రైతు బలవన్మ'రుణం'
- పంట పెట్టుబడి, వైద్యం కోసం 2 బ్యాంకుల్లో అప్పు
- రూ. 2 లక్షల రుణమాఫీ కాక మరింత ఆర్థిక భారం
- అధికారుల వేధింపులు తట్టుకోలేక ప్రైవేటు బ్యాంకులోనే పురుగుల మందు తాగిన దేవ్‌రావు

పేరుకు ఐదెకరాలున్నా.. రాళ్లు రప్పలు నిండి పంటలు పండని భూములవి.. వర్షం పడితే తప్ప సాగు చేసుకోలేని దైన్యమతడిది.. ఆ భూముల్లోనే పెట్టుబడి పెట్టి ఎలాగైనా పంటలు పండించి కష్టాల నుంచి గట్టెక్కాలనుకొని ప్రభుత్వరంగ బ్యాంకులో రూ.2 లక్షలకు పైగా రుణం తీసుకున్నాడు. 'రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేస్తా'మని కాంగ్రెస్ సర్కారు చెప్పిన మాటలు నిజమని నమ్మి.. తన పంట రుణం కూడా మాఫీ అవుతుందని ఆశ పడ్డాడు. ఈ క్రమంలో తన భార్యకు కిడ్నీ సమస్య తలెత్తి మరిన్ని ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి. కట్టుకున్నామె వైద్యం కోసం మరో ప్రైవేటు బ్యాంకును ఆశ్రయించి వ్యక్తిగత అప్పు తీసుకున్నాడు. వానకాలంలో వేసిన పత్తి, కంది చేతికిరాక చితికిపోవడం.. మరోవైపు వైద్యం కోసం ఖర్చులు తడిసిమోపెడవడంతో మానసికంగా కుంగిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టి రెండు కిస్తీలు కట్టక పోవడంతో బ్యాంకు అధికారులు వేధింపులకు దిగారు. ఓవైపు రుణమాఫీ కాకపోవడం.. మరోవైపు బ్యాంకు వేధింపులు అధికం కావడంతో ఇక చావే దిక్కనుకున్నాడు. రుణం తీసుకున్న బ్యాంకులోనే ఆదివాసీ గిరిజన రైతు జాదవ్ దేవ్‌రావు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో శనివారం జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పది మందికి అన్నం పెట్టే రైతన్న ఇలా దా'రుణం'గా తనువు చాలించడం ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. › 3



బ్యాంకులో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో రైతు దేవ్‌రావు, పురుగుల మందు డబ్బా

**దేవ్‌రావుది సర్కారు హత్యే**
**మాజీ మంత్రి కేటీఆర్**



# గోస గోస

## సర్కారు నిర్లక్ష్యం.. అన్నదాత ఆగమాగం

**చుట్టుముట్టిన నీళ్ల కరువు.. కరెంటు కష్టాలు**
**మరోవైపు బలవంతపు భూసేకరణలు**
**కడుపుమండి రోడ్డెక్కుతున్న అన్నదాతలు**
**రోజురోజుకూ పెరుగుతున్న ఆందోళనలు**
**వేర్వేరు కారణాలతో రాష్ట్రవ్యాప్తంగా రైతన్నల నిరసనలు**

పదేండ్ల పాటు కేసీఆర్ సర్కారు కడుపున పెట్టుకొని కాపాడుకున్న రైతులను.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ మళ్లీ రోడ్డున పడేసింది. ఏదో మార్పు తెస్తుందని నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచింది. రుణమాఫీ, పెట్టుబడిసాయం, ధాన్యానికి బోనస్ ఇలా అన్నింటా ప్రభుత్వం కోతలు పెట్టడం, సాగునీళ్లివ్వక, కరెంటు సరఫరా చెయ్యక పాత రోజులను మళ్లీ తేవడంతో కడుపు మండిన అన్నదాతలు రోజుకోచోట తమ ఆవేదన, ఆగ్రహాన్ని నిరసనల రూపంలో వెలిబుచ్చుతున్నారు. రాష్ట్రమంతటా ఆందోళనలను ఉధృతం చేస్తున్నారు. శనివారం పలు ప్రాంతాల్లో వేర్వేరు కారణాలతో రైతులు నిరసన తెలిపారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా భోగారంలో రూ.కోటిన్నర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ట్రాన్స్‌ఫార్మర్‌కు అధికారులు తాళం వేయడంతో నీళ్లందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనకు దిగారు. సబ్ స్టేషన్‌ను ప్రారంభించినా కరెంటు సరఫరా చేయడం లేదని వనపర్తి జిల్లా ఏదుట్ల సబ్‌స్టేషన్ వద్ద రైతులు నిరసన తెలిపారు. యాదాద్రి-భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో గొలుసుకట్టు చెరువులను నింపి సాగునీరు అందించాలని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలోని లక్ష్మాపురం శివారులో ఎస్సారెస్పీ పిల్ల కాల్వలను పూర్తి చేసి సాగునీళ్లివ్వాలని రైతులు కెనాల్‌లోకి దిగి తమ ఆవేదన వెలిబుచ్చారు. మరోవైపు 'మా భూములు మాకే కావాలి' అంటూ రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నానక్‌నగర్ ఫార్మాసిటీ బాధితులు సదస్సు వేదికగా నినదించారు.



### మా భూములు మాకేనని..

'మా భూములు మాకే కావాలి.. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చేది లేదు' అని రైతులు తెగేసి చెప్పారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నానక్‌నగర్‌లో శనివారం నిర్వహించిన సదస్సు వద్దకు వచ్చిన పోలీసులతో ఇలా వాగ్వాదానికి దిగారు.

### నీటి కోసం రిలే దీక్షలు

చెరువులన్నీ వట్టిపోయి.. భూగర్భ జలాలు అడుగంటి పొలాలు ఎండిపోతుండడంతో కన్నెర్రజేసిన రైతులు శనివారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో గొలుసుకట్టు చెరువులు నింపి పంట పొలాలకు నీళ్లందించాలని డిమాండ్ చేస్తున్నారు.



### మంత్రి సురేఖకు నిరసన సెగ

రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్ సర్కార్‌పై కడుపుమండిన రైతులు, మంత్రి సురేఖను శనివారం నిలదీశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి రాగా రైతుబంధు, రుణమాఫీ పేరిట తమను మోసం చేశారని బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు.



### కరెంట్ కోసం కదం..

సబ్‌స్టేషన్‌ను ప్రారంభించినా విద్యుత్తు సరఫరా చేయకపోవడంతో రైతులు కదం తొక్కారు. లోవోల్టేజీతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కొత్త సబ్‌స్టేషన్ నుంచి వెంటనే కరెంటు సరఫరా చేయాలని వనపర్తి జిల్లా ఏదుట్ల సబ్‌స్టేషన్ వద్ద శనివారం నిరసన తెలిపారు. › 3

# రేషన్‌కార్డులకూ కోతలు

## మేము లబ్ధిదారులను పెంచాలని చూస్తే ఎట్లా తగ్గించాలని రేవంత్ చూస్తున్నడు

## ప్రజాపాలన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో పెట్టిన అప్లికేషన్లు బుట్టదాఖలు: హరీశ్‌రావు

**రైతు కూలీలకు 12 వేలు ఎగ్గొట్టేందుకూ కుట్ర**
**ఉపాధి జాబ్ కార్డుతో లింకు పెట్టడమెందుకు?**
**1.04 కోట్ల మందిలో అనేక ఆంక్షలు పెట్టి 6 లక్షల మందినే ఎంపిక చేసే దురాలోచన**
**రాష్ట్ర ప్రజలంతా ఆగ్రహావేశాలతో ఉన్నరు**
**రేవంత్‌రెడ్డి పాపం.. అధికారులకు శాపం**
**బేలలో రైతుది కాంగ్రెస్ సర్కారు హత్యనే**
**కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**
**మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్**



హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెప్తున్న ప్రభుత్వ తీరు చూస్తుంటే.. పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలన్న సోయికంటే కోతలు ఎలా పెట్టాలన్న దురాలోచనే ఎక్కువ ఉన్నట్టు తెలుస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్హులకు రేషన్ కార్డులు అందకుండా కోతలు పెట్టేందుకు కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. అందరికీ పరమాన్నం పెడతామని ఆశజూపి అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి ప్రజలకు పంగనామాలు పెడుతున్నారని నిప్పులు చెరిగారు. ప్రజాపాలనలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో పెట్టిన అప్లికేషన్లు బుట్టదాఖలు చేసిన సర్కారు.. ఇటీవల కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల లిస్టును రూపొందించి గ్రామాలకు పంపిందని, ఆ జాబితా › 2వ పేజీలో

**సీఎంకు హరీశ్ లేఖ పూర్తిపాఠం వేదిక పేజీలో..**



మంచిర్యాల జిల్లా భీమారంలో మరోసారి సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి

# గ్రామసభకు ముందే అర్హులను తేల్చేశారు!


**వారం క్రితమే అధికారులకు అందిన జాబితా.. తమ పేర్లు లేవంటూ అర్హుల ఆందోళనలు**
**దిల్‌సుఖ్‌నగర్ ఏరియా వార్డులో సుమారు 10వేల మంది అర్హులుంటే.. జాబితాలో 144 పేర్లే**
**పాతకార్డుల్లో మార్పు, చేర్పులకు నో చాన్స్.. సర్కార్ చెప్పున్నదొకటి.. చేస్తున్నదొకటి** › 2

# నేలకొరిగిన బడే చొక్కారావు?

**పుజారీ కాంకేర్ ఎన్‌కౌంటర్‌లో మృతి**

మావోయిస్టు పార్టీ లేఖతో నిర్ధారణ
1998 నుంచి నేటి వరకు అజ్ఞాత జీవితం
ములుగు జిల్లా కాల్వపల్లిలో విషాదఛాయలు
ధ్రువీకరించని బస్తర్ ఐజీ

కొత్తగూడెం ప్రగతి మైదాన్/ములుగు, జనవరి 18: మావోయిస్టు కీలక నేత, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ (దాదా) అలియాస్ బడే చొక్కారావు (46) ప్రస్థానం ముగిసింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుజారి కాంకేర్ శివారులో ఈ నెల 16న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు నేలకొరిగినట్టు మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ శనివారం విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో 18 మంది చనిపోయినట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. మృతితో బడే చొక్కారావు 27 ఏండ్ల అజ్ఞాత జీవితానికి తెరపడింది. ఎన్‌కౌంటర్‌లో దామోదర్ మృతి చెందాడన్న విషయం తెలిసి ములుగు జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గతంలో జరిగిన పోలీస్ ఎదురుకాల్పుల్లో రెప్పపాటులో తప్పించుకున్న చొక్కారావు మరణవార్త విని తాడ్వాయి మండలం కాల్వపల్లి కంట తడిపెట్టింది. బడే ఎల్లయ్య, బతుకమ్మ సంతానమైన దామోదర్ కాల్వపల్లి ఊరట్టం పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. తర్వాత 1997లో గోవిందరావుపేటలో ఇంటర్మీడియట్ చదివారు. రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ విభాగంలో చురుగ్గా పనిచేసిన దామోదర్ అతడి తోడల్లుడు బడే మురళితో కలిసి అజ్ఞాతంలోకి వెళ్లాడు.



**దళ సభ్యుడి నుంచి కార్యదర్శి దాకా ప్రస్థానం**

బడే చొక్కారావు తొలుత దళ సభ్యుడిగా, ఎల్జీఎస్ కమాండర్‌గా, డిప్యూటీ కమాండర్‌గా, ఏటూరునాగారం ఏరియా కమిటీ కార్యదర్శిగా మావోయిస్టు పార్టీలో ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు. ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేయడంతోపాటు జిల్లా కమిటీ సభ్యుడిగా కూడా కొనసాగారు. ఖమ్మం, కరీంనగర్, › 2వ పేజీలో

ఔట్‌సోర్సింగ్‌కు గ్రూప్-2

## పేపర్ల తయారీ!

**ఓ సంస్థకు కట్టబెట్టిన కమిషన్**
**ఫలితంగా ప్రశ్నల్లో తప్పులు** › 8
**ప్రాథమిక కీలో 3 ప్రశ్నలు డిలీట్**






# మేడిగడ్డపై ముప్పేట దాడి!

**పునరుద్ధరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హైడ్రామా**

15 నెలలుగా ఉత్తర ప్రత్యుత్తరాలతో కాలయాపన
నాడు రెండ్రోజుల్లోనే వాలిపోయిన ఎన్డీఎస్‌ఏ
చెప్పకున్నా పరీక్షలు చేశారంటూ ఇప్పుడు మెలిక
లక్ష కోట్లు వృథా అంటూ కాంగ్రెస్-బీజేపీ విమర్శలు
ఏడాది దాటుతున్నా కొలిక్కిరాని మరమ్మతులు
నిరుడు వృథాగా పోయిన ప్రాణహిత జలాలు
వచ్చే సీజన్‌లోనూ ఇదే దుస్థితి అంటున్న నిపుణులు
నీళ్లందక అరిగోస పడుతున్న రైతులు

**నీటి కుట్రలు.. మళ్లీ మొదలు**



(గుండాల కృష్ణ)

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 18 (నమస్తే తెలంగాణ): మేడారం, అన్నారం, సుందిల్ల బరాజ్‌ల ఎగువన, దిగువన ఏయే సమయంలో ఎంత వరద వచ్చింది? ఎంత దిగువకు విడుదల చేశారు? (గేజ్ అండ్ డిశ్చార్జి). సుందిల్ల బరాజ్ పరిధిలో సముద్రమట్టానికి 100 మీటర్ల వద్ద ఐదు కిలోమీటర్ల వరకు గోదావరి నది ప్రవాహస్థాయి (రివర్ క్రాస్ సెక్షన్) ఎలా ఉంది? ఇవీ.. కేంద్ర ప్రభుత్వ › 5వ పేజీలో



కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ భవనానికి రేవంత్‌రెడ్డి తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన బోర్డు

# కొండారెడ్డిపల్లి పంచాయతీకి సీఎం రేవంత్‌రెడ్డి తండ్రి పేరు

ప్రభుత్వ నిధులతో నిర్మాణం › 8
ముఖ్యమంత్రి తీరుపై గ్రామస్థుల విస్మయం